భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

23, సెప్టెంబర్ 2026, బుధవారం భారత్ సమాచార్

నర్సాపూర్‌లో గేమింగ్ కేసు.. ఇద్దరికి రిమాండ్



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2025లో నమోదైన టీఎస్ గేమింగ్ చట్టం కేసులో ఇద్దరు నిందితులకు 30 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ నర్సాపూర్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బాల్ రెడ్డి తీర్పు వెలువరించారు. కేసు విచారణ అనంతరం నిందితులు దోషులుగా తేలడంతో కోర్టు ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

ఇద్దరికి రిమాండ్

కేసులో దోషులుగా తేలిన అహ్మద్ నగర్‌కు చెందిన బేగరి కుమార్, జనకంపేట్‌కు చెందిన జక్కుల నర్సింలుకు కోర్టు 30 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు వారిని రిమాండ్‌కు తరలించారు.

మరో 8 మందికి జరిమానా

ఇదే కేసులో మిగిలిన ఎనిమిది మందికి ఒక్కొక్కరికి రూ.3 వేల చొప్పున జరిమానా విధిస్తూ నర్సాపూర్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బాల్ రెడ్డి తీర్పు వెలువరించారు. కేసుకు సంబంధించిన విచారణ, ఆధారాలను పరిశీలించిన అనంతరం కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది.

పోలీసుల దర్యాప్తు

ఈ కేసును నర్సాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి.ఎ. రంజిత్ కుమార్ దర్యాప్తు చేశారు. దర్యాప్తులో భాగంగా కేసుకు సంబంధించిన వివరాలను సేకరించి కోర్టులో సమర్పించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో స్టేషన్ రైటర్ బి. సురేష్, కోర్టు కానిస్టేబుల్ హరిబాబు గౌడ్ సహకరించారు. కోర్టు తీర్పుతో కేసు తదుపరి ప్రక్రియ కొనసాగనుంది.

© 2026 Bharath Samachar